
# జోక్

## చూడ చూడ రుచులువేరు వేరు




**సూరంపూడి విశ్వం**

మా ఆఫీసులో వృషీధర రావు అడుగుపెట్టిన వేళావిశేషం అంత మహత్తరమైనది కావడం చేత, తంతే బూరెల బుట్టలో పడ్డట్టు పడ్డాడు ఆ సీట్లో!

అంతవరకూ ఆ సీట్లో పని చేసిన ఏకదంతం ఆ సీటుకి ''కామధేనువు''అని ముద్దు పేరు కూడా పెట్టుకున్నాడు. అటువంటి సీటుని వదులుకోవాల్సి వచ్చినందుకు ఒక వైపు ఎంతగా బాధపడ్డాడో... మరోవైపు దాన్ని రెండెట్టి గుణిరిచి, అంతగా తిట్టుకున్నాడు వృషీధరరావుని.

మనిషి నల్లగా తుమ్మమొద్దులా వుంటాడు.



అరవింద దళాయతాక్షుడు కాదుగానీ, ఆజానుబాహుడే! ముందుకు దూసుకువచ్చిన బానంత పొట్టతో, భార్యామణి మీదున్న గౌరవం కొద్దీ నవమాసాలూ తనే మోస్తున్నట్టుంటాడు.

ఎక్కడయినా బావగాని, వంగతోటలో కాదన్నట్టు వృషేధరరావుకి మరే విషయంలోనయినా మొహమాటం వుందేమోగానీ, తిండి విషయంలో బొత్తిగా లేదు. ఎవరైనా అతగాడిని భోజనానికి పిలుస్తే, చిరునవ్వులో అంగీకరిస్తూ, అదే నవ్వుతో భోజనంలో తనకు ఏర్పాటు చేయవలసిన ఆధరవుల 'లిస్టు' కూడా చెప్తాడు. తిండి విషయంలో అంత నిర్మొహమాటస్తుడు!

వృషేధరరావుని కేవలం తిండిపోతు అని కొట్టి పారెయ్యడానికి వీలులేదు. అంతో ఇంతో సాహిత్యాభిమానం కలవాడు.

వృషేధరరావుని ఎంత తిట్టుకున్నా, ఏకదంతం ట్రాన్స్ఫర్ మీద వెళ్లిపోతూ, తన సీటు ఇస్తూ, అతగాడిని మంచి భోక్తగా ఆఫీసులో అందరికీ పరిచయం చేసి మరీ వెళ్లాడు.

అప్పటినుంచీ ఎవరైనా ఏవిషయంలోనైనా అతగాడిని భోక్తగా ఆహ్వానించినప్పుడు, వృషేధరరావు అవతలివాడి ఆర్థిక పరిస్థితిని పోలీసు కుక్కలా పసిగట్టి సమయానుకూలంగా రేటు చెప్పేవాడు. ముఖ్యంగా తద్దినాలకు మరీనూ!

భోక్తగా వచ్చిన వృషేధరరావు అన్నీ మళ్లీ మళ్లీ అడిగి వడ్డించుకుని తినేవాడు. అలాగ కనుక తింటే పితృ దేవతలు ఎంతో తృప్తి చెందుతారు అని పెద్దలంటారు కనుక, ఆఫీసులోను వూళ్లో తెలిసినవాళ్లూ, ఆబ్దికాలకు ఇతగాడినే భోక్తగా ఆహ్వానించేవారు.

వృషేధరరావు శలవు రోజున ఇంట్లో టిఫెన్ ఏదేనా చేయమంటే ఆవిడ గారికి యజ్ఞం చేసినంత పనయ్యేది. అగ్ని సాక్షిగా కూర్చున్న పొయ్యి దగ్గర్నించి లేచేది లేదు ఓ పట్టాన. ఆవిడ అలాగ వాయిలు వాయిలు వేయడం, ఇతగాడు అవలీలగా లాగించేయడం!

ఆఫీసులో ఎవరైనా మాట్లాడుకుంటూ "రేపు ఫలానా ఫంక్షన్‌కి పిలిచారు! వెళ్లాలి!! అని గనక అంటే, అక్కడే కనక వృషేధరరావు వుండటం జరుగుతే వెంటనే కలుగజేసుకుని "అయితే మనకి దేవతార్చన" అక్కడే నన్నమాట!" అనేవాడు నవ్వుతూ!

ఒకసారి ఒక విందులో భోజనం చేస్తూ, స్నేహితులతో సరదాగా కబుర్లు చెబుతూ ఇలా అన్నాడు!

తిండి కలిగితే— కండ గలదోయ్!

కండగలవాడు — మనిషోయ్! అని! మన గురజాడ అప్పారావుగారు అన్లేదూ! అసలు నేను పుట్టినప్పుడే ఎలిమెంటరీ స్కూలు పిల్లాడిలా వుండేవాడినని, నీడిని పౌండ్లు, కిలోల్లో కాదు టన్నుల్లో తూచాలి ఎంత బరువో?" అనేవాడుట మా తాతయ్య! అని తన దేహదారుఢ్యం గురించి తనే గర్వంగా చెప్పుకునేవాడు.

ఒకసారి ఇంట్లో నా భార్య, మా వాళ్లేళ్ల నెధవ, పుట్టింటికి వెళ్లారు. రాత్రి వంటకు కావలసిన కూరలు ఆఫీసునుండి వస్తూ కొనుక్కుని విపరీతంగా ఆకలి వేయడంతో ఎదురుగా వున్న శంకర విలాస్ అనే మన భానుహోటల్‌కి వెళ్లాను.

హోటల్ చాలా రద్దీగా వుంది. ఒక మూల ఒక కాలేజీ పిల్ల కూర్చుని వుంది. ఆ టేబుల్ వద్ద ఒక్క కుర్చీ మాత్రం ఖాళీగా వుండటంతో వెళ్లి ఆ అమ్మాయి ఎదురుగా కూర్చున్నాను. అంతలో సర్వరు వచ్చాడు.

నేను ఇడ్లీ సాంబారు చెప్పాను.

ఆ అమ్మాయి కాఫీ చెప్పింది.

సర్వరు ఇడ్లీ సాంబారు తెచ్చాడు. నేను తింటూ మినపట్టు చెప్పాను. మరికొద్ది నిమిషాల్లో మినపట్టు వచ్చింది. నేను మసాలా ఉప్మా చెప్పాను.. మరి కొద్ది నిమిషాల్లో మసాలా ఉప్మా వచ్చింది. ఆ అమ్మాయికి కాఫీ మాత్రం రాలేదు!

నేను మరో ప్లేటు ఉప్మా చెప్పాను. వచ్చింది!

ఆ అమ్మాయికి నవ్వు వచ్చింది? కానీ కాఫీరాలేదు!

ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే, సర్వరు నాకు సప్లయి చేసే ఖంగారులో పాపం! ఆ అమ్మాయి విషయమే మర్చిపోయాడు. ఆ అమ్మాయి ఆర్డరిచ్చిన కాఫీ విషయం బొత్తిగా మర్చిపోయాడు.

నాకు అబ్బాయి పుట్టాకా, రాత్రుళ్లు కొన్నాళ్ళ నిద్దట్లో కలవరించేవాడినట.. వీడికి అన్న ప్రాసన ఎప్పుడు చేద్దామే? అని! ఇలాగ తన విషయాలను కూడా గుట్టుకాకుండా చెబుతూ, చుట్టూ వున్న స్నేహితులను సరదాగా నవ్వించే సహృదయుడు వృషేధరరావు.

ఒకరోజు సాయంత్రం వృషేధరరావు ఆఫీసులో నా సీటు దగ్గరికి వచ్చి, లీవ్ లెటర్ ఇచ్చాడు మర్నాడు హెడ్ క్లర్కు రామనాధానికి అందజేయమని.

"మరి రామనాధానికి నువ్వంటే పడి చావదుగా! నీ లీవు శాంక్షన్ చేస్తాడంటావా పోనీ మన మేనేజరుకి నువ్వే స్వయంగా అందజేయలేక పోయావా?" అన్నాను.

"నువ్వు చెప్పింది మరీ బాగుందోయ్ విశ్వం. నన్ను తెలిసి పులి నోట్లో తల దూర్చమంటావా?" నేను కనిపిస్తే చాలు ఆంబోతులా రంకెవేస్తాడు శలవలు ఎక్కువగా పెడ్తున్నానని పైగా నాకు ఇక్కడి జీతం రాళ్లకన్నా, భోక్తగా సైరాబడే బాగుందిట. నేను మరీ తిండి పుష్టి గలవాడినని ఓ కామెంట్ కూడా విసిరాడు.

"అతగాడి ఉద్దేశ్యంలో తిండి పుష్టి అంటే పై



అలవాటే!

చనిపోయే ముందు భర్తతో దిగులుగా అంది కాంతం "నేను చనిపోయాక 'దయ్యం' అవుతానేమోనని భయంగా ఉందండీ...?"

"ఫరవాలేదు కాంతం. దయ్యాలతో మాట్లాడడం నాకు అలవాటే" శూన్యంలోకి చూస్తూ అన్నాడు భర్త గోవిందం.

మహర్షి (కొత్తగూడెం)

రాబడి గురించి, నిజమే మరి! అటువంటి వాడు తినలేదు. తిన్నా అరిగే చావదాయె? ఏదో నేను కామధేనువు సీట్లో నాలుగు డబ్బులు సంపాదించు కుంటున్నానని ఆ ఏడుపెందుకు చెప్పు?'' అన్నాడు.

''మరి రామనాథానికి కూడా నువ్వంటే పడి చావదుగా! అసలే నువ్వు ఆ సీట్లో తెగ బలిసిపోతున్నావని బాధపడుతున్నాడాయె'' అన్నాను.

మరేం ఫరవాలేదు గురూ! తప్పకుండా లీవ్ శాంక్షన్ చేస్తాడు. చచ్చినట్టు చేస్తాడు. నా కోసం కాదు. చచ్చిపోయిన వాడి బాబుకోసం అయినా చేస్తాడు. ఎందుకంటే, నేను శలవుపెట్టేది ఆయనగారి తండ్రి ఆబ్దికానికి భోక్తగా వెళ్లడానికే! అన్నాడు వృషేధరరావు చిరునవ్వులు చిందిస్తూ!

ఒకసారి కార్తీక మాసంలో మా స్టాఫ్ అందరం కలిసి 'వన సంతర్పణ' ఏర్పాటుచేసుకున్నాం. ఉదయం కాఫీ, టిఫిన్లు కానిచ్చి అందరం కబుర్లలో పడ్డాం.

అంతలో మా ఆఫీసు ప్యూను రంగయ్య, ఒక కాగితాన్ని వృషేధరరావుకి ఇచ్చాడు సంతకం చెయ్యమని. పక్కనే కూర్చున్న నేను ఆ కాగితంలో రాసివున్న మేటర్ చదివేందుకు ముందుకు వంగాను ''వన సంతర్పణ— దాని విశిష్టత'' గురించి మాట్లాడే ప్రముఖ వక్త అయిన శ్రీ రామానుజంగారి పేరు తరువాత వృషేధరరావు పేరు వుంది.


ఆ కాగితం పంపినవాడు ప్రయాణ మేనేజరు! కాదంటే కుదరదు కనుక, సంతకం చెయ్యక తప్పలేదు వృషేధరరావుకి.

ప్యూన్ వెళ్లిపోయాకా ''గురూ! భోజనానంతరం, ఏ ఫలహారమో పుచ్చుకోగలం కానీ, ఇలాగ ఉపన్యాసాలు స్వీకరించడం అతి కష్టం అన్నాడు నాతో అతి జాలిగా!

మరో అయిదు నిమిషాలకు నా ప్రక్కనుండిలేచి, దూరంగా వున్న బాదం చెట్టుకిందకు వెళ్లి కూర్చుని తీవ్రంగా ఆలోచించడం మొదలుపెట్టాడు. బుర్రకు కాస్తంత పదును పెట్టి, ఉపన్యాసంలో 'పేల్చవలసిన' మాటల సామగ్రిని సిద్ధం చేసుకుందామని!

అలాగ ఆలోచిస్తూ కూర్చున్న వృషేధరరావుకి మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

మరో విషయం, మరో విషయం ఎందుకు? అసలు ''భోజనం'' విషయమే ఎత్తుకుంటే, కొన్ని సంగతులనైనా తేలిగ్గా వడ్డించవచ్చు! అనుకున్నాడు. పైగా ఏ ఘట్టంలో పదార్థం, శ్రోతలకు మొహం మొత్తేటట్టు అనిపిస్తోందో, అక్కడికి ఆపెయ్యవచ్చు! ఈ రకంగా జీవహింస చేసేపాపం తప్పుతుంది అనుకున్నాడు.



**సూదితో సమానం**

''ఇంజక్షన్ పది రూపాయలు అని చెప్పి ఇప్పుడు ఇరవై రూపాయలు అడుగుతున్నారేంటి?'' డాక్టర్‌ను అడిగాడు గోవిందం.

''మిగతా పది 'దూది' ఖరీదు లేవయ్యా...'' చెప్పాడు డాక్టర్ ఖచ్చితం.

మహర్షి(కొత్తగూడెం)

అంతలోనే వంట బ్రాహ్మడు, అందరి దగ్గరికీ వచ్చి, ''వడ్డనలు అవుతున్నాయి లేవండి!'' అంటూ అందర్నీ నిలేసిపోయాడు. అందరూ లేచి నిలబడ్డారు, విస్తళ్ల వైపు వెళ్లేందుకు, మరుక్షణంలో అందరూ ''దంతవు పని'' మొదలు పెట్టారు.

భోజనాల అయ్యాకా అందరూ ఆ పచ్చిగడ్డి మీదకు చేరారు. కొందరు భుక్తాయాసం తీర్చుకుంటూ అటూ ఇటూ దొర్లుతుంటే మరికొందరు చిన్న సైజు కునుకు లాగారు.

అప్పటికి సమయం సాయంత్రం నాలుగయింది. ''బలవంతపు బ్రాహ్మణార్థం అంటే ఇదే కాబోలు! ఏనాడో చేసుకున్న పాపం కాకపోతే, నేను ఉపన్యసించడం ఏమిటి? నా బొంద! వృషేధరరావు మనసులో! ఇవే మాటల్ని కొంతమంది పైకే అన్నారు కూడా!

అందరూ ముఖ్యఅతిథి అయిన శ్రీ రామానుజంగారి రాక కోసం ఎదురు చూస్తుండగా, ఒక నరం లాంటి మనిషొచ్చి ఆయనకు వంట్లో బాగోనందున రావడంలేదని, ఆ కబురు నాతో చెప్పి, ఇక్కడ చెప్పమని పంపించారని విన్నవించుకున్నాడు.

అప్పటికి నలుదెసలా నన్నగా కాటుకరేఖల్లాగ చీకట్లు ముసురుకుంటున్నాయి. చలిగాలి గిలిగింతలు పెడుతోంది పక్కుల్లాగ!

''వృషేధరం! నువ్వు అదృష్టవంతుడివోయ్! ఎంచక్కా ఉపన్యాసం బారినుండి తప్పించుకున్నావు! అన్నాను దారిలో నవ్వుతూ!

అవును మరి! ఇప్పటిదాకా పదార్థాల సంతర్పణ జరిగిందాయె! ఇక ఇప్పుడేమో 'పదాల సంతర్పణ' జరుగుతుందని అనుకున్నాం. ముఖ్య అతిథి రాకపోవడంతో దీనికి కూడా ''తర్పణ'' అయిపోయింది!'' అన్నాడు వృషేధరరావు చెరగని చిరునవ్వుతో!

పైగా ఇలా అన్నాడు.

అయినా, నాలాంటి వాడికి తిండి పెట్టాలి గాని ఇలాగ ఉపన్యాసాలూ, కథాకళి నృత్యాలూ, అంటే ఎలాగ? అవి అరిగి చావవు. తిండి అంటే జ్ఞాపకం వచ్చింది. అసలు మనవాళ్లు ''భోజనం చెయ్యడం'' అనే మాటని ఎన్ని రకాలుగా వాడతారో నీకు తెలుసా! తిండి తినడం, ఎంగిలిపడటం, అయిందనిపించడం, దేవతార్చన, సాపాటు, మంచి మాట చేసుకోవడం, పొగు చెల్లించడం, పార్వణం, అశనం, పిండం, నాలాయిరు తీర్చుకోవడం ఇలాగ.. ఎన్ని రకాలో... నడుస్తూనే చెప్తున్నాడు.

వృషేధరరావు ఇంకా ఏదో అనబోయాడు. అంతలో సిటీ బస్సు వచ్చి మా ముందు ఆగింది. అది నేను ఎక్కవలసిన బస్.

''అదృష్టవంతుడివి నేను! బస్ వచ్చింది కాబట్టి సరిపోయింది. లేకపోతే మరికొన్ని పేజీల్లో నన్ను కూడా తినేసేవాడు ఆ నాగుడు!'' అనుకుంటూ బస్ ఎక్కాను. ●





ఇంట్లో తయారు చేసినట్లు రుచి. తయారుచేసుకునే శ్రమే లేదు.